www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 10 జులై 2025

5

పశ్చిమ గోదావరి



అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలి : డిఇఒ

భీమవరం :జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఇవిఎన్ఎస్ఎస్‌బిఎల్.నారాయణ అన్నారు. వేండ్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిఇఒ నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా సమయానికి హాజరు కావాలని, తరగతి గది బాధ్యత ఉపాధ్యాయులదేనని సూచించారు. విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంతోపాటు జంక్ ఫుడ్స్ తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు జివివి.శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, ఎం.వెంకటరమణ, బోసుబాబు, రాధ, పంపన సాయిబాబు, ఫణిరాజేష్, విశ్వనాథరాజు, రాజవర్ధిని, నాగు బాబు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తూ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం కన్నెర్ర చేసింది. అన్ని రంగాల కార్మికులూ సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యమై సత్తా చాటారు. కార్మికులతో పెట్టుకున్న, పొట్ట కొట్టిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయి ఖబర్దార్ అంటూ హెచ్చరించింది. వేల మంది కార్మికులు తమ ఐక్య బలాన్ని నిరూపితంచేసి కదం తొక్కారు. ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని నేతలు చేసిన ప్రసంగాలు కార్మికుల్లో ఉద్యమ స్ఫూర్తిని రేకెత్తించాయి. జిల్లాలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది.



భీమవరంలో ర్యాలీ చేస్తున్న నేతలు, కార్మికులు

కార్మికుల కన్నెర్ర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం

జిల్లాలో సార్వత్రిక సమ్మె విజయవంతం

ఆకట్టుకున్న భారీ ర్యాలీలు

మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం

టిడిపి ,జనసేన, వైసిపిలు బిజెపికి దాసోహం : టీచర్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా కేంద్రం భీమవరంలో సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సార్వత్రిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి హాజరయ్యారు. వివిధ రంగాలు, పరిశ్రమలకు చెందిన వేల మంది కార్మికులు సమ్మెకు తరలివచ్చారు. బజారు లాగుడు బండ్లు, రైస్ మిల్లు వర్కర్స్, మెడికల్ రిప్స్, బ్యాంకు, పోస్టల్, ఎల్ఐసి, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, ఆశాలు, స్కూల్ స్వీపర్లు, ఆటో కార్మికులు, అంగన్‌వాడీలు, సివిల్ సప్లయీస్, షాపు వర్కర్స్, ఆక్వా కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు, వ్యకాస, ఉపాధ్యాయ, విద్యార్థి, కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములయ్యారు.



తాడేపల్లిగూడెంలో..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిఐటియు పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా విచ్చేసిన బలరాం మాట్లాడారు. ప్రాణాలు పణంగా పెట్టి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి జీవితాలను మోడీ ప్రభుత్వం సర్వనాశనం చేస్తోందన్నారు. 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచారని విమర్శించారు. టిడిపి, జనసేన, వైసిపి కనీసం నోరు మెదపకుండా మోడీకి వంత పలుకుతున్నాయన్నారు. అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదని, కనీస ఉద్యోగ భద్రత కూడా లేదని తెలిపారు. స్కీం వర్కర్లకు వేతన సమస్య తీవ్రంగా వేధిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకులు, గనులు, విమానాశ్రయాలు, పోర్టులు, రోడ్లు అమ్మేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం మెడలు వంచి, 2029లో ఇంటికి సాగనంపి ఎర్రజెండాను అధికారంలోకి తీసుకురావాలని, తద్వారా కార్మిక చట్టాలు, హక్కులు కాపాడుకోగలమని చెప్పారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి గోపీమూర్తి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ చట్టాలు మారుస్తుంటే రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి మోడీకి మద్దతు పలకడం సిగ్గుచేటని విమర్శించారు. పోరాడి సాధించిన 8 గంటల పని దినాలను లేకుండా చేస్తున్నారని విమర్శించారు. సమ్మెకు ఏ రాజకీయ పార్టీ అయినా మద్దతు ఇచ్చిందా అని ప్రశ్నించారు. సిపిఎం మినహా ఏ రాజకీయ పార్టీ నాయకుడూ మాట్లాడారా అని అడిగారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇంటి సత్యనారాయణ, మెడికల్ సేల్స్ అండ్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, టియుసిసి నాయకులు దండు శ్రీనివాస్ రాజు, సిఐటియు పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. సిఐటియు భీమవరం మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ సభకు ముగింపు పలికారు. ఈ సభలో యూనియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కె. భువనేశ్వర్, ఎల్ఐసి ఎంప్లాయీస్ నాయకులు జి.గురుప్రసాద్, వివిధ ట్రేడ్ యూనియన్లు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు సిహెచ్ మహాలక్ష్మి, ఎ.రమాదేవి, బి.రాజేశ్వరి, సామంతులు ఉదయభాస్కర్, నీలాపురాజు, బి.వరలక్ష్మి, జక్కంశెట్టి సత్యనారాయణ, కారుమంచి క్రాంతిబాబు, ఎం.వైకుంఠం, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, బి.సత్యనారాయణ, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కృష్ణ, కోదండం పాల్గొన్నారు.



ఆకివీడులో..



నరసాపురంలో..



తణుకులో..



పాలకొల్లులో..

ఆకట్టుకున్న భారీ ర్యాలీ

సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ పట్టణ వాసులను ఆకట్టుకుంది. వేలాది మంది కార్మికులు సమ్మెకు విచ్చేసి ర్యాలీలో ముందుకు సాగారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వెంకట్రామా థియేటర్ రోడ్డు మీదుగా ప్రకాశం చౌక్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, గాంధీ చౌక్, నటరాజ్ థియేటర్ రోడ్డు, వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డు, బాంబే స్వీట్ రోడ్డు మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్ సెంటర్, పోలీస్ బొమ్మ సెంటర్, అన్నపూర్ణ థియేటర్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకూ ర్యాలీ సాగింది.

తాడేపల్లిగూడెం : పోరాటాల ద్వారా అనేక చట్టాలు సాధించుకున్నామని, చట్టాలను మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌ల రూపంలో తీసేయాలని చూస్తోందని సిఐటియు రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం అన్నారు. సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన స్థానిక ఎన్‌కె గ్రౌండ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు స్థానిక యూనియన్ల సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌కె గ్రౌండ్ నుంచి గొల్లగూడెం సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంతెన సీతారాం హాజరై మాట్లాడారు. బ్రిటీషు కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడం సరికాదన్నారు. కార్మికుల శ్రమ లేనిదే పెట్టుబడి దారులకు సంపద లేదన్నారు. సిఐటియు జిల్లా నాయకులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలు ఎవరి దయా దాక్షిణ్యాలతో వచ్చినవి కావని, కార్మికులు ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చాయని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు



ఆచంటలో..

చేపడతామని హెచ్చరించారు. సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జవ్వాది శ్రీను, కరెడ్ల రామకృష్ణ, మడకా రాజు, ధనాల వెంకటరావు, కండెల్లి సోమరాజు, కె.నాగమణి, ధీనా స్వరూప రాణి, గోపిరెడ్డి దుర్గాభవాని, దొడ్డిగర్ల నాగరత్నం, తుంగ లక్ష్మి, వి.సారమ్మ, సత్తి కోదండ రామిరెడ్డి, చల్లా చంద్రరావు, చిటికిన రాము, ఎన్.కష్ణ, జి.నాగేశ్వరరావు, దేశంశెట్టి సతీష్, ఎం.గంటలరావు పాల్గొన్నారు.

ఎఐబిఇఎ బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టివి.సూర్యనారాయణ, కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్ఎస్.ప్రసాద్, బిఇఐ స్టాఫ్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవిత బీమా సంస్థలోని 3, 4 తరగతుల ఉద్యోగులు, ఏజెంట్లు ఆ కార్యాలయం వద్ద గేట్ మీటింగ్ నిర్వహించి నినాదాలు చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి సొలస సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ, ఏజెంట్స్ యూనియన్ నాయకులు గోవింద్ మాట్లాడారు.

తణుకు : నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులు జీవించే హక్కును హరిస్తూ కట్టుబానిసలుగా మార్చే మోడీ సర్కార్ యత్నాలను తిప్పి కొట్టాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ పిలుపునిచ్చారు. తణుకులో ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన సభలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని గాలికొదిలి వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ.అజయకుమారి, ఎఐటియుసి, సిఐటియు నాయకులు చిక్కాల దుర్గాప్రసాద్, ఎన్.ఫణీంద్ర, కె.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, డి.ముసలయ్య, గార రంగారావు, దేవ పెద్దిరాజు, అత్రు వెంకట్రావు, ముందుల ముత్తయ్య, అనంత విక్రమ్, బొంగు శ్రీరామ్మూర్తి, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి, పిఎల్ నరసింహారావు, ఎం.రమేష్, గుబ్బల గోపి, వల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్.ఆదినారాయణ బాబు, నళిని, మధు షీల, జ్యోతి, బళ్ల చిన వీరభద్రం, పుచ్చకాయల భాస్కరరావు పాల్గొన్నారు.

నరసాపురం : ఆక్వా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు డిమాండ్ చేశారు. నరసాపురం పట్టణ పరిసర గ్రామాల్లోని ఆక్వా పరిశ్రమల వద్ద కార్మికులతో నిరసన తెలిపారు. కూడళ్ల వద్ద పరిశ్రమలో పని ప్రదేశంలో మహిళా కార్మికులతో గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ ఆక్వా పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా కార్మికుల పరిస్థితి దయనీయమన్నారు. కార్మికులకు కల్పించాల్సిన కనీస హక్కులను సైతం హరించి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మిక చట్టాల అమలుకు ఆక్వా కార్మికులంతా సంఘటితమవ్వాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు కోడి లక్ష్మణ్, కోరాడు బద్రి, పైలా సత్తిబాబు, నోముల కొండ, బూడిద జోగేశ్వరరావు, పొన్నాడ మల్లేష్, గుత్తుల శ్రీరామ్, చంద్రుడు, స్వామి, సోమేశ్వరం, సురేష్ నాయకత్వం వహించారు.

సమ్మెలో ఆక్వా కార్మికులు, రైస్‌మిల్లు, బజారు జట్టు, సొసైటీ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశా, మిడ్డే మీల్స్, ఐకెపి, బ్యాంకింగ్, రైల్వే, సివిల్ సప్లై, మున్సిపల్ రంగాల ఉద్యోగ, కార్మికులు విధులు బహిష్కరించి పాల్గొన్నారు. బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా శివాలయం సెంటర్ వరకూ పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శివాలయం సెంటర్లో జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు మాట్లాడారు. నూతన లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు హక్కులను కోల్పోతున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు.

ఆకివీడు : కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ మెడలు వంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ పిలుపునిచ్చారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభకు సిఐటియు మండల అధ్యక్షులు పెంకి అప్పారావు అధ్యక్షత వహించారు. గోపాలన్ మాట్లాడారు. కార్మికులు ఈ విధానాన్ని ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. అంగన్వాడీలు, ఆశాలు, భవన నిర్మాణ, రైసు మిల్లు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం గాంధీజీ విగ్రహం నుండి మాదివాడ సెంటర్ వరకూ కూరగాయల మార్కెట్ మీదుగా ర్యాలీ నిర్వహించారు.

పాలకొల్లు : సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు, ఉద్యోగులు నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రాయ్, మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం కార్యక్రమానికి నాయకత్వం వహించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. రాయ్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ 19 దేశవ్యాప్త జాతీయ సమ్మెలు జరిగితే అత్యధికంగా 20 కోట్ల మంది ఈ సమ్మెలో పాల్గొన్నారని చెప్పారు. లక్ష్మి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు జయప్రభ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రామభద్రం, జిల్లా కార్యదర్శి పి.క్రాంతి కుమార్, ఎల్ఐసి ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తరపున టి.కోటేశ్వరరావు మాట్లాడారు. అలాగే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాసుపత్రి వద్ద ధర్నా చేశారు. నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి, హెడ్ నర్సులు సంఘీభావం తెలిపారు. ధర్నాలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నూలి లక్ష్మీనారాయణ, పస్తుల లక్ష్మణ్, నక్కా రాజేష్, తిరుమాని రమేష్, పసుపులేటి ఫైత్, గొల్ల మీనాకుమారి, కిరణ్, భోగి వెంకట కృష్ణ, సుజిని పాల్గొన్నారు. ఎల్ఐసి కార్యాలయ ఉద్యోగులు నిరసన తెలిపారు. సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, కార్యదర్శి సురేంద్రన్, పెన్షనర్ల సంఘం నాయకులు నరసింహారావు, ఏజెంట్ల సంఘం నాయకులు బాపిరాజు మాట్లాడారు. సిఐటియు నేతలు పెచ్చెట్టి సత్యనారాయణ, యర్రా అజయ్, చల్లా సోమేశ్వరరావు, పురుషోత్తం పాల్గొన్నారు.

ఆచంట : కార్మిక వర్గంతో పాటు రైతాంగం నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ అన్నారు. ఆచంట రామేశ్వరస్వామి సత్రం నుంచి మన్నేవారివీధి, కాపులపాలెం, మదన గోపాల స్వామి దేవాలయం, కచేరీ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కచేరీ సెంటర్లో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఆచంట, వల్లూరులో సిఐటియు మండల కన్వీనర్ వైట్ల ఉషారాణి, బండి రంగారావు అధ్యక్షతన జరిగిన సమ్మె విజయవంతమైంది. గోపాలన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టి యంత్రాలను ప్రారంభించిందని విమర్శించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌విఎన్.శర్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు పి.మోహన్‌రావు, తలుపూరి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, నెక్కంటి కృష్ణమూర్తి, మన్నే బ్రహ్మయ్య, చదలవాడ చంటిబాబు, ఉన్నమట్ల పద్మారావు, రొక్కాల దేవదానం, మైలే విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, నక్క శైలజ, కమల, చిట్టూరి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎన్నికలు ఎగ్గొట్టి.. త్రిసభ్య కమిటీలు..!

2018 నుంచి సహకార సంఘాలకు ఎన్నికలు నిల్

వైసిపి దారిలోనే కూటమి సర్కార్

రాజకీయ పునరావాస కేంద్రాలుగా సహకార సంఘాలు

ఏలూరు జిల్లాలో 159కుగాను 34 సంఘాలకు కమిటీలు నియామకం

పశ్చిమలో 122కుగాను ఒక సంఘానికి కమిటీ ఏర్పాటు

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వాలు విఫలం



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రభుత్వాలు మారినా సహకార సంఘాలకు రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు మాత్రం నిర్వహించని పరిస్థితి నెలకొంది. సహకార సంఘాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చేసిన పరిస్థితి ఉంది. 2018 నుంచి ఇప్పటి వరకూ సహకార సంఘాలకు రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీల పేరుతో ప్రభుత్వాలు సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుతో సహకార సంఘాల్లో అవినీతి మరింత పెచ్చుమీరుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూటమి సర్కార్ సైతం సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ తొలిజాబితా విడుదల చేయడంపై రైతుల్లో తీవ్ర చర్చ సాగుతోంది. దీంతో ఎన్నికలు ఎగ్గొటి త్రిసభ్య కమిటీలను నియమించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో 159 సహకార సంఘాలు ఉండగా, పశ్చిమగోదావరి జిల్లాలో 122 మొత్తం 281 సహకార సంఘాలు ఉన్నాయి. జిల్లాలో రైతులకు సహకార సంఘాలు ఎంతో దన్నుగా నిలుస్తున్నాయి. లక్షలాది మంది రైతులు సహకార సంఘాల్లో రుణాలు తీసుకుని వ్యవసాయం సాగిస్తున్న పరిస్థితి ఉంది. సహకార సంఘాలకు రాజ్యాంగబద్ధంగా ఐదేళ్లకొకసారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. సహకార సంఘాల అధ్యక్షులను, డైరెక్టర్లను అందులోని సభ్యులు తమ ఓటు ద్వారా ఎన్నుకుంటారు. ప్రతి సహకార సంఘానికి 12 మంది వరకూ డైరెక్టర్లు ఉంటారు. ఎస్‌టి కోటా ఉన్నచోట 13 మందితో కమిటీ ఉంటుంది. 2013 జనవరిలో అప్పటి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించింది. 2018 జనవరితో వాటి పదవీ కాలం ముగిసింది. అప్పట్లో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం సాధారణ ఎన్నికలు దగ్గర పడటంతో పదవీకాలం పొడిగిస్తూ నిర్ణయం తీసుకుని ముందుకు సాగిపోయింది. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీని నియమించింది. ఒకరిని ఛైర్మన్‌గా, ఇద్దరు సభ్యులను ఏర్పాటు చేసి ఐదేళ్లు కాలక్షేపం చేసింది. అప్పట్లో దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి.

వైసిపి బాటలోనే కూటమి సర్కార్

2024 ఎన్నికల్లో కూటమి సర్కార్ అధికారంలోకి రావడంతో వైసిపి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలను రద్దు చేసింది. ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో సహకార ఎన్నికలు జరగడం ఖాయమని అంతా భావించారు. ఏడాది తర్వాత ఎన్నికలకు తిలోదకాలు ఇచ్చేసి త్రిసభ్య కమిటీల ఏర్పాటుకు పూనుకుంది. దీనిలో భాగంగా తొలివిడతగా ఏలూరు జిల్లాలో 34 సంఘాలకు త్రిసభ్య కమిటీలను ప్రకటించింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఒక్క సంఘానికే మాత్రమే కమిటీని నియమించింది. రెండో జాబితాలో మరిన్ని సంఘాలకు కమిటీలను నియమించనున్నట్లు తెలుస్తోంది. తొలి జాబితాలో అత్యధికంగా టిడిపి వారికే అవకాశం ఇచ్చినట్లు చెబుతున్నారు. జులై నెలాఖరులోగా త్రిసభ్య కమిటీల నియామకం పూర్తికావొచ్చని అధికారులు చెబుతుండగా, రాజకీయ నాయకులు మాత్రం రెండు, మూడు రోజుల్లోనే మరో జాబితా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సహకార పదవులపై ఆశలు పెట్టుకున్న వారిలో టెన్షన్ నెలకొంది. త్రిసభ్య కమిటీల నియామకం కారణంగా రైతులకు ఏవిధమైన న్యాయం జరగడం లేదు. తాము ఓటువేసి గెలిపించిన నాయకులను అయితే వెళ్లి నిలదీసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం నియమించడంతో రైతులకు సరైన సమాధానం చెప్పడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. సహకార సంఘాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చడంపై రైతుల్లో తీవ్ర చర్చ సాగుతోంది.

నేడు మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ముస్తాబు

జిల్లాలో 1,960 పాఠశాలలు, 121 జూనియర్ కళాశాల్లో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్, టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు రంగు రంగుల కాగిత తోరణాలు, మామిడి ఆకుల తోరణాలు, అరటి మొక్కలతో అలంకరణ నూతన శోభను సంతరించుకున్నాయి. 1960 పాఠశాలలు, 121 జూనియర్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పూర్వపు విద్యార్థులు ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కానున్నారు.



ముస్తాబైన వేండ్ర హైస్కూల్

అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. ఇప్పటికే ఆయా పాఠశాలల పరిధిలో తల్లిదండ్రులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు, పూర్వపు విద్యార్థులకు పాఠశాలల యాజమాన్యాల ద్వారా ఆహ్వానాలు పంపారు. విద్యార్థులు కొత్త యూనిఫామ్ ధరించి తల్లిదండ్రులతో ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు సిద్ధమవుతున్నారు. అమ్మ పేరుతో ప్రతి విద్యార్థి చేతా ఒక మొక్కను నాటించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యాన శాఖ ద్వారా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తల్లికి పాదపూజ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి భోజనం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులుగా రోజువారీ సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల యాజమాన్యాలకు ఎప్పటికప్పుడు పలు సూచనలు సలహాలు అందించి వారిని సమాయత్తం చేశారు.

మా పాఠశాల మాకు కావాలి

ఎల్ఇ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రుల రాస్తారోకో - తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



తహశీల్దార్‌తో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - పెనుమంట్ర

మా స్కూల్ మాకు కావాలి అంటూ స్కూల్ ప్రారంభమైన నాటి నుంచి ఆందోళన చేస్తున్న విషయం విదితమే. అయితే పెనుమంట్ర ఎల్ఇ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పెనుమంట్ర ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. వీరి పోరాటానికి కార్మిక చట్టాల రద్దు కోరుతూ అటువైపుగా ప్రదర్శనతో వెళ్తున్న సిఐటియు, తదితర సంఘాల నేతలు మద్దతుగా నిలిచి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెల రోజులకుపైగా విలీనం చేసిన పాఠశాలకు వెళ్లకుండా పాత ఎల్ఇ పాఠశాలలోనే ఉండిపోయిన 3, 4, 5 తరగతుల విద్యార్థులు 27 మందికి హాజరు వేయకుండా, భోజనం పెట్టకుండా విద్యాశాఖ ఇబ్బంది పెడుతోందని తల్లిండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా సాగితే పిల్లలకు హాజరు తగ్గిందని, తల్లికి వందనం పథకం వర్తించకుండా చేస్తారని ఆందోళన చెందుతున్నాఉ.

తహశీల్దార్ కార్యాలయం ముట్టడి..

ఈ మేరకు ఎల్ఇ పాఠశాలకు కూత వేటు దూరంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయాన్ని వారు ముట్టడించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ వై.రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంపిపి కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు), సర్పంచి తాడిపర్తి ప్రసన్న, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు వీరెడ్డి, వైసిపి నాయకులు కర్రి వేణుబాబు, చిన్న, వెలగల వారి పాలెం సురేష్, ఓడూరు సర్పంచి బుర్ర రవికుమార్, సుంకర సీతారాం, కోట వెంకటేశ్వరరావు, డాక్టర్ ఉన్నమట్ల మునిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - మొగల్తూరు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తోందని ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ తెలిపారు. మొగల్తూరులోని కొండవారిపాలెంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, పోలీస్ స్టేషన్ సమీపంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఎంఎల్ఎ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొగల్తూరులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేషీ నుంచి కమిషనర్ కృష్ణతేజ బృందం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని అనారోగ్య సమస్యలతో సొంత నిధులతో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, బోనం నరసింహారావు, మెట్ల రాంబాబు, మెండు రాజేష్ పాల్గొన్నారు.




శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విప్ నాయకర్


ఎండ తీవ్రతతో ఖాళీగా ఉన్న రోడ్డు

భానుడి భగభగలు

ప్రజలు ఉక్కిరిబిక్కిరి

ఆకివీడు : మండలంలో బుధవారం ఎండ తీవ్రత విపరీతంగా పెరిగింది. వేసవిని మరిపించింది. దీంతో ప్రజలు విలవిలలాడుతున్నారు. ఉదయం 8 గంటల వరకు మేఘావృతమై ఉన్న ఆకాశం మెల్లిమెల్లిగా మబ్బులు తగ్గి ఎండవైపు తిరిగింది. క్రమంగా పెరిగిన ఎండ 10 గంటలు దాటేసరికి తీవ్ర స్థాయికి చేరింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 38 డిగ్రీలు ఎండ నమోదు కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. సాధారణంగా జూలైలో వానలు పడటం ప్రకృతి సహజం. అందుకు విరుద్ధంగా బుధవారం వేడిగాలులు వీచాయి. ఈ ఎండ తీవ్రతకు 11 గంటలకే జనాభా రద్దీ తగ్గింది. సాయంత్రం 3:30 దాటే వరకు కూడా రోడ్లు వెలవెలబోయాయి. ప్రజలు రోడ్ల మీదకు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడింది. మొత్తం మీద బుధవారం వాతావరణం ఇక్కడ పూర్తి భిన్నంగా ఏర్పడింది.


ఉండిలో కరపత్రాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి - ఉండి

సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు అన్నారు. స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామకృష్ణరాజు ఆదేశాల మేరకు బుధవారం ఉండి మండలం పాములపర్రు, ఉనుదుర్రు, ఉండి గ్రామాల్లో కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసి వైస్ ఛైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, నాయకులు కేసన యాదగిరి, మాంద్రు సందీప్, మజ్జి కృష్ణప్రసాద్, కర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తణుకు : రాష్ట్రంలో మహిళలను అవమానపరచే విధంగా, కించపరచే విధంగా వైసిపి నేతలు వ్యవహరించడం సిగ్గుచేటని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి నేత ప్రసన్నకుమార్‌రెడ్డి మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బుధవారం తణుకు పట్టణ పరిధిలోని 32, 33 వార్డుల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగిన ఎంఎల్ఎ రాధాకృష్ణ గత ఏడాది కాలంగా అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

మొగల్తూరు : రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. మండలంలోని పేరుపాలెం సౌత్, పేరుపాలెం నార్త్ గ్రామాలలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పేరుపాలెం సౌత్ ప్రెసిడెంట్ కొప్పాడ నాగవర్మ, పేరుపాలెం నార్త్ ప్రెసిడెంట్ వడ్డే సూర్యకృష్ణ, సత్తినేని త్రిమూర్తులు, సర్వేశ్వరావు, బాబ్జి, కౌరు ముత్యాలరావు పాల్గొన్నారు.

పోడూరు : గత ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకం, విధ్వంసాల పాలన సాగిందని, ప్రజలు జగన్‌రెడ్డిని ఇంటికి పంపించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ అన్నారు. మంగళవారం పోడూరు మండలం పండిత విల్లూరు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో గణపతినీడి రాంబాబు, కోరిపల్లి రామచంద్రరావు, నామాల శ్రీనివాస్, పిల్లి రామకృష్ణ, కోడేటి రామకృష్ణ, కేత ప్రభుదాసు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో నిలిచిపోయే ఆవిష్కరణలు చేపట్టాలి

ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్‌వి.రమణారావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం


దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే కొత్త కొత్త ఆవిష్కరణల రూపకల్పనకు కృషి చేయాలని ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్‌వి.రమణరావు సూచించారు. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయంతో విద్యా సంస్థలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐసిటి అకాడమీ, ఎపి నిట్, వరంగల్ నిట్ హబ్ సంయుక్తంగా బయో ప్రాసెసింగ్ [illegible] ప్రోటీన్ సైన్స్ [illegible] అనే అంశంపై రెండు వారాల ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎన్‌వి.రమణరావు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతల సహాయంతో నాణ్యమైన పరిశోధనలు చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సాహించాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బోళ్ల తనదైన ముద్ర

ఎంఎల్ఎ రాధాకృష్ణ

తణుకు : ఉన్నత విద్యను అభ్యసించిన మాజీ కేంద్ర మంత్రి బోళ్ల బులిరామయ్య రాజకీయంలో, సేవారంగంలో, సాంకేతికరంగంలో తనదైన ముద్రను వేసుకున్నారని, పారిశ్రామికవేత్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం తణుకు కూటమి కార్యాలయంలో బోళ్ల బులిరామయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బులిరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిన ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టంపై అవగాహనా ర్యాలీ


ర్యాలీలో మాట్లాడుతున్న సర్పంచి

ఉండి : ఉపాధి హామీ చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చిన్నపులేరు గ్రామ సర్పంచి పెన్మెత్స సావిత్రమ్మ రామరాజు సూచించారు. బుధవారం ఉపాధి హామీ చట్టంపై అవగాహనా ర్యాలీని ఎన్ఆర్‌బి అమృతవర్షిణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ శ్రామికులకు 100 రోజుల పని దినాన్ని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. అనంతరం ఎన్ఆర్‌బి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

విలేకరులను బ్లాక్ మెయిల్ చేయడం తగదు : తహశీల్దార్


మాట్లాడుతున్న తహశీల్దార్

పాలకొల్లు : మండలంలోని కొన్ని గ్రామాల్లో నియోజకవర్గంతో సంబంధంలేని అక్రిడిటేషన్ లేని విలేకరులు అధికారులను, ప్రజలను బెదిరిస్తున్నారని తహశీల్దార్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. [illegible]


గణపవరంలో..


కాళ్లలో..


మొగల్తూరులో..


ఉండిలో..


పాలకోడేరులో..


పెంటపాడులో..


వీరవాసరంలో..


పెనుగొండలో..


యలమంచిలిలో..

సార్వత్రిక సమ్మె పాలకవర్గాలకు చెంపదెబ్బ

కదంతొక్కిన కార్మికులు

మోడీ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె జిల్లాలో విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి కార్మికులు పెద్ద ఎత్తున కదిలివచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, సంక్షేమం అమలు చేయాలని నినదించారు. పలుచోట్ల ర్యాలీలు, మానవహారం చేపట్టారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

వీరవాసరంలో సంబరాలు చేసుకుంటున్న కేంద్ర పాలకులకు సార్వత్రిక సమ్మె చెంప దెబ్బ వంటిదని, ఇప్పటికైనా విధానాలు మార్చుకోవాలని కార్మిక ప్రజా సంఘాలు హెచ్చరించాయి. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా వీరవాసరంలో ఎపిడబ్ల్యూజెఎఫ్, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ సభ నిర్వహించారు. స్కూల్స్ సంస్థలు, బ్యాంకులు మూతపడ్డాయి. రైస్ మిల్ కార్మికులు, భవన నిర్మాణ, ఆటో కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి పి.నాగరత్నం, రైతుసంఘం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. **పెంటపాడులో** ప్రజాసంఘాల కార్యాలయం నుంచి కార్మికులు, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్, భవన నిర్మాణ కార్మికులు, రైస్‌మిల్ కార్మికులు, గోడౌన్స్ కార్మికులు, సివిల్ సప్లై, రైల్వే గూడ్స్ షెడ్, ఉల్లిపాయల మార్కెట్ కార్మికులు వందలాది మందితో ప్రజాసంఘాల కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు దూలం ప్రసాద్ అధ్యక్షతన సభ జరిగింది. మండల కన్వీనర్ సిరపరుపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, జె.శ్యామల కుమారి, వై.జయంతి, బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. అల్లు సుబ్బారావు, గంట కోటి వెన్నెల, చిన్న శ్రీను, గాది వెంకట్రావు పాల్గొన్నారు. **అత్తిలిలో** మండల కేంద్రం అత్తిలిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సుందరయ్య భవనం నుంచి ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయం మీదుగా బ్యాంకు కాలనీ వీధి నుంచి అత్తిలి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. నాయకులు బి.విజయ్, కె.ధర్మేంద్ర, వి.రాంబాబు, టి.మాధవి పాల్గొన్నారు. **కాళ్లలో** లేబర్ కోడ్‌లు రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు గొర్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యాన నిర్వహించిన ర్యాలీలో స్కీం వర్కర్స్, భవననిర్మాణ కార్మికులు, ఆటో, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండా సూరిబాబు అధ్యక్షతన సభ నిర్వహించారు. అంగన్వాడీ నాయకులు దావులూరి మార్తమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పైడితల్లి, దగ్గులూరి అనిత పాల్గొన్నారు. **మొగల్తూరులో** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరుచుకుని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రదర్శనలో నాయకులు ఒడుగు శ్రీను, యడ్ల చిట్టిబాబు, ఆదూరి సాంబమూర్తి, కొత్తపల్లి నాగరాజు పాల్గొన్నారు. **గణపవరంలో** స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి పోలీస్ ఐలాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు సిఐటియు మండల నాయకులు బత్తి రామకోటి అధ్యక్షత వహించారు. మండల అధ్యక్షులు ఎం.పెంటారావు, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు కాటుక ఝాన్సీ, కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెచ్చెట్టి నరశింహమూర్తి పాల్గొన్నారు. **ఉండిలో** సిఐటియు జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్ ఆధ్వర్యాన ప్రజాసంఘాల నాయకులు సమ్మెలో పాల్గొని ఉండి బస్టాండ్ నుంచి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మెయిన్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అంగన్వాడీ జిల్లా నాయకురాలు హసీనా, కొట్టాడ వెంకటేశ్వరరావు, వీరవల్లి మాధవరావు, గడి కుసుమ, దేవి మాట్లాడారు. **పాలకోడేరులో** మండల కేంద్రమైన పాలకోడేరులో సిఐటియు ఆధ్వర్యాన నిర్వహించిన బహిరంగ సభకు సిఐటియు మండల కన్వీనర్, ఎస్.లారెన్స్ కుమారి అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి హాజరై, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేషాపు అశ్రియ్య మాట్లాడారు. అనంతరం బహిరంగ సభ ప్రాంతం నుంచి రావి చెట్టు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం నిర్వహించారు. రైస్ మిల్ వర్కర్స్ నాయకులు గోపాలరాజు, అంగన్వాడీ నాయకులు సిహెచ్.విమల పాల్గొన్నారు. **పెనుమంట్రలో** మండలంలోని బ్రాహ్మణ చెరువు సెంటర్ నుండి పెనుమంట్ర హై స్కూల్ సెంటర్ వరకు మండు టెండలో ర్యాలీ నిర్వహించారు. రైతుసంఘం రాష్ట్ర నాయకులు ఆకుల హరేరామ్, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు, సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడారు. అగ్రికల్చర్ కార్మికులు నూక రత్నం, కట్టా శ్రీలక్ష్మి, బొంతు పార్వతి పాల్గొన్నారు. **పోడూరులో** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆశావర్కర్ల జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు సంతమార్కెట్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్‌కి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ మండల కార్యదర్శి జె.ఉమాదేవి, ఆశావర్కర్ల జిల్లా కార్యదర్శి డి.జ్యోతి మాట్లాడారు. **పెనుగొండలో** కార్మికులు పెనుగొండ గ్రామపంచాయతీ పార్కు నుంచి వాసంశెట్టి వీరన్న స్మారక స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సెంటర్‌లో జరిగిన సభకు సిఐటియు మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు అధ్యక్షత వహించారు. సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. పిడి పరమేశ్వరి, కంకిపాటి లక్ష్మీకుమారి, గెడ్డం లక్ష్మి పాల్గొన్నారు. **యలమంచిలిలో** మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెలో సిఐటియు ఆధ్వర్యాన అంగన్వాడీ, ఆశ, వ్యవసాయ కార్మిక సంఘం, సహకారం సంఘం, ఐద్వా, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, పంచాయితీ కార్మికులు, యుటిఎఫ్, ఇతర కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు దేవ సుధాకర్, కె.శ్రీవర్ధిని, బాతిరెడ్డి జార్జి, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.


పెనుమంట్రలో..


పోడూరులో..



అత్తిలిలో..

ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకోవాలి

రాష్ట్ర విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెడుతున్న ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని రాష్ట్ర విప్, తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం గేదెల పరిశోధన స్థానం, వెంకట రామన్నగూడెంలో పశుగ్రాస వారోత్సవాలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్, బిజెపి కన్వీనర్ ఈతకోట భీమశంకర్ రావు పాల్గొన్నారు. ముందుగా మొక్కలు నాటి గోపూజ, రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు అనేక పథకాలను రైతులకు అందిస్తుందని, వారు ఈ పథకాలను సద్వినియోగపరుచుకుని పది మందికి ఉపాధి కల్పించాలని కోరారు. అందుకు గేదెల పరిశోధన సాల అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన రఘు, అడబాల నారాయణమూర్తి, రామిశెట్టి సురేష్ పాల్గొన్నారు.

తిరువణ్ణామలై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం నుంచి తిరువణ్ణామలై(అరుణాచలం) వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను భవిష్యత్‌లో వారానికి మూడు సార్లు నడిచే విధంగా కృషిచేస్తామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. నరసాపురం నుంచి తిరువణ్ణామలైకు స్పెషల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును బుధవారం కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ తిరువణ్ణామలై ప్రత్యేక రైలు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అరుణాచలం, తిరుపతి వెళ్లే భక్తులకు ఉపయోగపడుతుందని, జీవితంలో ఒక్కసారైనా అరుణాచలం వెళ్లి గిరి ప్రదర్శన చేయాలని హిందూ భక్తులు కోరుకుంటారని అలాంటి వారికి ఈ రైలు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు అరుణాచలం వెళ్లటానికి మన రాష్ట్రం నుంచి డైరెక్ట్‌గా రైలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి రావడంతో అనేకసార్లు రైల్వే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయగా వారు మొదట అంగీకరించలేదని, ప్రయోగాత్మకంగా మూడు నెలలపాటు స్పెషల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా నడపాలని తాను విజ్ఞప్తి చేయడంతో వారు అంగీకరించాలన్నారు. ప్రయాణికుల నుండి వస్తున్న డిమాండ్‌ను చూసి రైలు సర్వీసు కొనసాగించడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రి వర్మ, ఎంఎల్ఎ నాయకర్ ట్రైన్‌లో ప్రయాణించి, ప్రయాణికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీనివాస రావు, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అందే శంకర్, స్టేషన్ మేనేజర్ మధుబాబు, టిడిపి నరసాపురం ఇన్‌ఛార్జి రామరాజు పాల్గొన్నారు.

పాలకొల్లు : నరసాపురం - తిరువాణ్ణామలై ఎక్స్‌ప్రెస్ మొదటి రైలు బుధవారం పాలకొల్లు వచ్చినప్పుడు ఛాంబర్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ నరసాపురంలో రైలు ప్రారంభించగా పాలకొల్లు మీదుగా భీమవరం వెళ్లింది. ఛాంబర్ సభ్యులు కోరిన విధంగా మరిన్ని రైళ్లు వేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఛాంబర్ అధ్యక్షుడు కారుమూరి నరసింహారావు, కార్యదర్శి కఠారి నాగేంద్ర కుమార్, ఛాంబర్స్ కళాశాల కార్యదర్శి కెవి.సీతారామరాజు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ అవమానించారు

సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ

ప్రజాశక్తి - మొగల్తూరు

అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామ సర్పంచిగా పాల్గొంటున్న తనను అవమానకరంగా విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడారని మొగల్తూరు సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ ఆరోపించారు. మొగల్తూరులోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలో సీసీ రహదారుల శంకుస్థాపనలో పాల్గొన్న తనను శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం తనను ఎంఎల్ఎ పక్కకు తప్పుకోమన్నారని, స్థానికులు తనతో మాట్లాడడానికి వచ్చారన్నారు. సర్పంచి అని కూడా చూడకుండా నువ్వు నువ్వు అని ఏకవచనంతో మాట్లాడటం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఎస్‌సి మహిళను కాబట్టి చులకనగా మాట్లాడుతున్నారని ఆమె ఆరోపించారు. దీంతో కొండవారి పాలెంలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని ఆమె తెలిపారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌టి కాలనీ పాఠశాల విద్యార్థులకు బుధవారం విద్యా సామాగ్రి అందజేశారు. నోట్‌బుక్స్, పెన్స్, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ, పంచాయతీ సభ్యుడు గుండా వెంకట నరసింహారావు, గుద్దటి స్వామీజీ, గాయత్రి, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

రెండో వైద్యుని స్థానాన్ని భర్తీ చేయండి

ప్రజాశక్తి - ఉండి

ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న రెండో వైద్యుని స్థానాన్ని వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు. గతంలో ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ బళ్లారి సాయిచంద్ర ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో అనంతపురం వెళ్లగా అప్పటి నుంచి ఆస్థానం ఖాళీగానే ఉండిపోయింది. ప్రస్తుతం వైద్యాధికారిగా ఉన్న డాక్టర్ పి.లక్ష్మి సునంద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాలలో ఉన్నప్పుడు ఆసుపత్రిలో రోగులను పరీక్షించే నాధుడే లేడని పలువురు వాపోతున్నారు. రెండో వైద్యుని అవసరం ఉండటంతో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

మిత్రుడికి ఆపన్న హస్తం


మిత్రుడికి నగదు అందజేస్తున్న మిత్ర బృందం

ప్రజాశక్తి - వీరవాసరం

అనారోగ్యానికి గురైన తమ మిత్రుడికి మిత్ర బృందం అంతా కలిసి ఆపన్న హస్తం అందించి ఆదర్శంగా నిలిచారు. వీరవాసరం ఎంఆర్‌కె జెడ్‌పి హైస్కూల్ 1986-87 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తన మిత్రుడు దుండి సూరన్న అనారోగ్యానికి గురవ్వడంతో వైద్యం నిమిత్తం బుధవారం కొంత మొత్తం నగదును అందజేశారు. వీరంతా గత ఐదు సంవత్సరాలుగా ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని ఆ గ్రూపు ద్వారా కష్టసుఖాలను పంచుకుంటున్నారు. సంక్రాంతికి అపూర్వ సమ్మేళనం నిర్వహించుకుని, కలుసుకుని ఒక రోజంతా ఆనందంగా గడిపారు. తమ మిత్రులలో ఒకరైన దుండి సూరన్న అనారోగ్యానికి గురవ్వడంతో ఆవేదన చెందారు. సూరన్నకు ఆర్థికంగా సహాయ పడాలన్న ఆలోచన వచ్చిందే తడవుగా మిత్రులంతా తలోకొంత వేసుకొని మొత్తం రూ.61 వేలు వైద్యం నిమిత్తం సూరన్నకు అందజేశారు. కార్యక్రమంలో కోడూరి వెంకటలక్ష్మి, ఉన్నమట్ల మోహన్ రావు, ముద్రగడ శ్రీనివాసరావు, గవిరెడ్డి శ్రీనివాసరావు, కంచర్ల బాబి, పంతంరాము, బాజంకి సన్యాసిరావు, చికెలే చిట్టిబాబు, మల్లుల జైకృష్ణ, ఆర్‌కె.నాయుడు, పంజా శ్రీను పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పర్యావరణ పరిరక్షణకై అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు ఆర్మీ, నేవి అధికారులు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఎన్విరాల్మెంట్ ప్రొటాక్షన్ సెల్ కమిటీ కన్వీనర్, లయన్స్ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బుధవారం పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ లెఫ్టినెంట్ తంగెల్ల హరిబాబు, మాజీ నేవి అధికారి తంగెల్ల రవీంద్ర, పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి నగర్ రోడ్ నెంబర్-1లో అపార్ట్మెంట్ వద్ద రోడ్‌కి ఇరువైపులా, నిట్ రోడ్లో లోటాస్ ఎన్ క్లేవ్ వద్ద రోడ్‌కి ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో డైమండ్స్ లయన్స్ క్లబ్ సభ్యులు, మహాలక్ష్మి నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, లయన్స్ వాకర్స్ మీసాల మాస్టార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణపవరం : లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు గణపవరం లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు అన్నారు. బుధవారం స్థానిక బాలాజీ మెడికల్ షాపు వద్ద 30 మంది పేదలకు పులిహోర, తినుబండరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కెఎస్ఎన్.మూర్తి, కాకర్ల వినాయక, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులు మొక్కలు సంరక్షించాలి

సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్యామ్ సుందర్

ప్రజాశక్తి - కాళ్ల

విద్యార్థులందరూ తల్లి పేరున మొక్క నాటి పెద్దది అయ్యేంత వరకు సంరక్షించే బాధ్యత వహించాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్యామ్ సుందర్ అన్నారు. బుధవారం కోపల్లె హై స్కూల్లో ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి తల్లిలాంటిదని, ప్రకృతికి ప్రాణాదారం అయిన చెట్లు ప్రాణికోటికి ప్రాణాదారం అని పేర్కొన్నారు. మొక్కల విశిష్టతను క్షుణ్ణంగా తెలియజేశారు. సిఎంఒ చంద్రశేఖర్, ఎఎంఒ సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.నిర్మలాదేవి పాల్గొన్నారు.

హామీలు జిఒలుగా ఇవ్వండి : ఆశాలు

ప్రజాశక్తి - ఆకివీడు

ప్రభుత్వం తమ కష్టాన్ని ఎంత మాత్రం గుర్తించడం లేదని, తమకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే జిఒలుగా విడుదల చేయాలని ఆశాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంకాలం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో పట్టణ ఆశా సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పద్మ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రస్తుతం ఆశాల పరిస్థితి దౌర్భాగ్యంగా మారిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జీతం పదివేలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర రకాలైన ఏవిధమైన లబ్ధి చేకూరకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. నగరాల్లో 3 వేల నుంచి 4 వేల వరకు ఉన్న జనాభాకు ఒక ఆశా నియమిస్తున్నారని, పల్లెల్లో 1500 వరకు నిర్ణయించిన ప్రభుత్వం 2,500 మందికి పెరిగిన కొత్తవారిని నియమించడం లేదన్నారు. ఇది ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే పని అయిన వారి స్థానాల్లో తిరిగి అక్కడ కొత్త నియామకం చేపట్టకపోవడం దయనీయమన్నారు. ఉన్న ఆశాలకే ఆ భాగాన్ని సర్దుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే తమకు కనీస వేతనం రూ.26 వేలు మంజూరు చేసి 2024 ఫిబ్రవరిలో ఇచ్చిన హామీలను జిఒలు రూపంలో విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకురాలు వైకుంఠపురం మాట్లాడుతూ ఖాళీ అయిన స్థానాల్లో నూతన ఆశాలను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HONBLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) ELURU
OS.603/2024

Between:
1.కందుకూరి ప్రభావతి ...ప్లయింటిఫ్
&
చిత్రప్రగడ & 8 అదర్స్ ...డిఫెండెంట్స్

పైనంబరు గ్రంథంలో D2 చిత్రప్రగడ శ్రీనివాస్, S/o.నరసింహకృష్ణుడు, R/o.సావిత్రి కృష్ణ నిలయం, సౌభాగ్యలక్ష్మి గుడి దగ్గర, సత్రంపాడు, ఏలూరు.
D3. చిత్రప్రగడ హరినాగ బాపిరాజు, S/o.నరసింహకృష్ణుడు, ప్లాట్ నెం.204, 2వ ఫ్లోర్, డి-బ్లాక్, శ్రీలక్ష్మి సుభాన్ ఆర్కేడ్ చందనగర్, హైదరాబాద్, తెలంగాణ.
D4. చిత్రప్రగడ రఘురాం, S/o.నరసింహకృష్ణుడు, R/o.సావిత్రి కృష్ణ నిలయం, ప్లాట్ నెం.102, 1st ఫ్లోర్, వి.ఆర్.లక్ష్మి ఎన్‌క్లేవ్ ప్రేమ్‌నగర్, బోడుప్పల్, హైదరాబాద్.
D6. కమిడి వెంకట పద్మావతి, w/o.కమిడి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ BSNL ఎంప్లాయి పోతురాజు బాబు గుడి దగ్గర, తూర్పు వీధి, ఏలూరు.
D7. చిత్ర ప్రగడ జయశ్రీ, W/o. సత్యనారాయణ R/o.18-9-9-56/8/2 చంద్రాయన్ గుట్ట, రామాలయం దగ్గర, కేశవగిరి, హైదరాబాద్.
అనువారులకు నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట ది.**30-07-2025 ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఏలూరు **ఓ.సుజాత,** అడ్వకేట్
తేది.25-60-2025 ఏలూరు.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, ఓగిడి అయినపర్రు గ్రామానికి చెందిన సాలాపు కుమార్ బాబు పాస్‌పోర్ట్ నెం - **K8538119** తీసుకుని జిరాక్స్ నిమిత్తం ఓగిడి నుండి తణుకు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
సాలాపు కుమార్‌బాబు
S/o. సాలాపు రమణ, డోర్ నెం-3-65/1
తూర్పు కాపుల వీధి, పాఠశాల దగ్గర
ఓగిడి, అయినపర్రు గ్రామం, ఇరగవరం మండలం
పశ్చిమగోదావరి జిల్లా-534320
ఫోన్ నెం-7981010120

Before The Motor Accidents Claims Tribunal Cum Hon'ble VIIIth Addl. District Judge and Spl. Judge for SC @ ST POA Act - Eluru, W.G.Dist
M.V.O.P.No. 521/2023

Between:
రాజులపాటి పార్వతి & అదర్స్ ...పిటీషీనర్స్
&
పూడి సింహాచలం & అదర్స్ ...రెస్పాండెంట్స్

పై నెంబరు గ్రంథంలో R2 పుట్ల శ్రీవాణి W/o. పుట్ల కిషోర్‌బాబు, ఓనర్ ఆఫ్ గ్లామర్ మోటార్ సైకిల్ బేరింగ్ No: Ap-39 CD 9625 R/o. O#103, SC. కాలనీ, ముసునూరు గ్రామం, కృష్ణాజిల్లా (ప్రస్తుత ఏలూరు జిల్లా) అను వారికి నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట ది. **04-09-2025 వ తేది ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
శంకు రఘురామ్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
తేది:07-07-2025 సెల్: 85208 11119

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE Vth ADDL, DISTRICT JUDGE WEST GODAVARI, ELURU
M.V.O. P. No.81/2025

Between:
Reddy Saritha and others
...Petitioners
And
Y.V.V.L. Durga Prasad and others
...Respondents

To:R2
Sri. M/s Spectrum India Chemicals Rep by Sri Vacham Suman, Owner of Car Bearing No. KA 32 P 3621, R/o H.No.480/6/111/22/4, Balaji Complex, GDA Colony, Filter Bed Road, Gulbarga, of Karnataka State - 585104. The 2nd respondent shall be present before the Hon'ble court on 17-07-2025 at about 10:00 AM personally or through an advocate and to file if any counter in the above OP, otherwise ex-party orders will be passed against you in the above matter.
As per the orders of the Hon'ble 7th Additional District Judge Eluru dated 01-07-2025 please be published the above matter in your daily paper.
Date of Hearing:17-07-2025
Dr. Eluru Venkateswara Rao
Eluru Advocate, Eluru
Cell: 9440188677